# ★ ఆయువు పట్టు ★

అసలు ఆలోచనలు రావటం పూర్తిగా మానివేసినది బుర్ర మొద్దుబారి పోతున్నది చ ఛ

డిటెక్టివు వాలిగారి పరిస్థితి మహా ఘోరంగా తయారయింది నోటమాట లేదు బుర్రలో ఆలోచనలు వేసవికాలంలో నీళ్లయింకిపోయినట్లే యింకిపోతున్నాయి..

ఉన్నట్లుండి వాలిగారు చిన్నగా పెంట తెట్టి పెద్దగా నవ్వారు, ఓ చిరునవ్వు

గతచరిత్రలో ఏనాడైన ప్రఖ్యాత డిటెక్టివు శ్రీ వాలిచుట్టకాల్చింది అచుట్ట పొగలోకి గంభీరంగా చూస్తూ, చుట్టపీకల కేసు (Case) మీద, ఒకటి, రెండుసార్లు కనీసం దృష్టి సారించంది, పొరపాటునైనా, పరదాకైనా, ఆలోచనలు వచ్చాయా!

డిటెక్టివువాలి మరుక్షణంలో కోటు జేబులో చేయిపెట్టారు – చుట్టలులేవు అసలు కేసే లేదు. అన్ని జేబులు త్వర త్వరగా వెదికారు కనిపించలా. డ్రాయరు చూచారు అల్మా షెల్ఫు. పడకగది పందిరిమంచం వంటగది.. ఎక్కడ గాలించినా లేదు

డిటెక్టివు వాలి కళ్లుతిరిగిపోతున్నాయి గుండెలు బద్దలౌతున్నాయి

"అనంత తేజస్సుతో దేదీప్యమానంగా రాత్రి వరకు వెలిగిన వాలిగారి ప్రతిభ ఒక్కక్షణంలో వాలిపోయింది సర్వకాలాలలో కళకళలాడుతూ గంభీరకాంతుల్ని వెదజల్లే వారిముఖారవిందం ముడుచుకుపోయి ముడతలు పడ్డది ఆలోచనాలోకాన్ని ఆకళించుకొని, అహర్నిశలు అక్కడే తిష్టవేసే, వాలి ఒక్క చుట్టముక్క, దానిపైన లేకపోయేసరికి ఆలోకానికే ex-మెంబరై కూర్చున్నాడు విచారంగా!

అతిచాకచక్యంతో అపరాధ పరిశోధనలు జరిపే, మహామేధావి, డిటెక్టివు జాతికే పితృతుల్యులైన, వాలి గార్ని చూడా మన్నట్లు "వారి ప్రధాన శిష్యరేణువు" "తస్కరజాతి పరిశోధక" శ్రీ అశ్వత్థామ వేంచేశాడు

చిరంజీవి అశ్వత్థామను చూస్తునే చిన్నగా కళ్ళ నీళ్లు పెట్టుకొని నిశ్శబ్దంగా విలపించారు వాలి తన దురదృష్టాన్ని గూర్చి తనివి తీరా వినిపించారు

తనకు జీవితంలో, తలచని, ఆశించని కష్టం వచ్చిందన్నారు రెండు నిలువులా క్రుంగిపోవటానికి వుద్యుక్తులవుతూ—

"నాయినా అశ్వత్థామా! ఒక్క చిన్న కోరిక, మరేంలేదు నేను ఈడిటెక్టివు లోకంనుండి రాలిపోపోతున్నాను, కాపాడ గల్గితే నీవే! నాచుట్టలకేసు ఎక్కడుందో పరిశోధించిపెట్టు నీకు కృతజ్ఞుణ్నిగా వుంటాను" అన్నారు

అశ్వత్థామ ముఖ కవళికలు క్షణక్షణానికి వివర్ణమై పోతున్నాయి సినిమాలో బొమ్మలా అశ్వత్థామ ముఖారవిందం. పీకె అముదం తాగినట్లు మారిపోయింది.

"మీరంతగా నాకు చెప్పాలా గురూజీ, అంత సమర్థత వుంటే, మీ చుట్టపీకల కేసును వెతికి ఏప్పుడో యివ్వకపోయానా! కాని

మౌనంగా నసిగి, సన్నగా గొణిగాడు

ఈపలుకులతో పంచ ప్రాణాలు దాటి పాదులు తప్పుకొనే పరిస్థితికొచ్చినయ్ ప్రఖ్యాత డిటెక్టివ్ శ్రీ వాలిగారికి మాట్లాడే స్థితినుండి మౌనావస్థకు జారిపోయాడు "అదేం" అన్నట్లు చూశాడు అశ్వత్థామకేసి

"నాకు పరసనల్ సెక్రటరి మిస్ సురేఖ గారు ప్రక్కనలేంది బుర్రపని చెయ్యదు. అసలు మిస్ సురేఖ రెండు కళ్లలోకి లోతుగా చూడంది ఆలోచనలే రావు" ప్రక్కకు చూస్తూ పలికాడు చిరంజీవి

కొద్ది క్షణాలు, డిటెక్టివ్ వాలి, చిరంజీవి డిటెక్టివ్ అశ్వత్థామ పెద్ద మొత్తంలో విచారించారు

అంతలో బయట కారుహారను, "బుర్" మంది అశ్వత్థామ, ఆనందంతో హాయిగా నవ్వి గర్వంగా వాలికేసి చూసి "మిస్ సురేఖ" అంటూ బయటకు "తుర్" మన్నాడు

వాలి కష్టాలు కట్టకడపటి కొచ్చినట్లు కలలు కన్నాడు

మరుక్షణంలో "కష్టాలు కట్టలు కట్టుకొస్తాయి కాదనలేం! తృప్తిగా మిస్ సురేఖ కళ్లల్లోకి చూసే భాగ్యం లేదు ఆమె కుడి కన్ను వాచిపోయిందిట కట్టుకట్టుకొంది ఆపరేషన్ చేయాల్సి వస్తుందేమోనని అనుమానంగా వుంది అంటూ అ సహాయతను సూచించాడు అశ్వత్థామ, సురేఖా సమేతుడై లోపలికొస్తూ!

వాలి హృదయం పూర్తిగా క్రుంగిపోయే ప్రయత్నంలో వుంది

అకస్మాత్తుగా మెరపులాంటి ఆలోచన తట్టింది మిస్ సురేఖ నిలుచున్న పళంగా గావుకేక పెట్టింది దగ్గరలో వున్న అశ్వత్థామ కర్ణపుటాలలో కసుక్కున కక్కేసింది దాన్ని కాస్త ఆవిడియాను అదిరిపడి, అశ్వత్థామ, "ఆల్ రైట్," అంటూ ఫోను డయలు తిప్పాడు

"హంతకనాశన" డిటెక్టివ్ హనుమంత గార్ని పిలిచి సంగతి సందర్భాలు వివరించి, తక్షణ సహాయానికి తగు జాగ్రత్తలతో రమ్మని చెప్పాడు

"హనుమంతం వాలిగారికి వాటిల్లిన అవాంతరానికి విచారించి, మరికొంత విచారాన్ని మాటల్లో కలిపేసి గొంతుతో వినిపించారు తుదిమాటల్లో తన భూతఅద్దం కనపడలేదని, అది లేనిది తనకిది సాధ్యం కాదని తన ఇబ్బంది వెల్లడించారు"

"పోనీ మరో చుట్టపీకలకేసు కొంటే పోతుందిగా అంటూ తేల్చేశాడు"

"అచ్చే లాభంలేదు ఆయన పచ్చరంగు కేసే కావాలి మీ భూతద్దంమాదిరే" అశ్వ

(55 వ పేజీ చూడండి)

ఆది పాండురంగ భక్త విజయం
1 వ సంపుటి
తెలుగు రూ 6
కవి కోవిల్ దాసల దేవరాజ స్వామిగళ్
పోస్టేజి 1 రూ అదనం
కాపీలు ఈ దిగువ వారివద్ద దొరకును
ఎమ్ ఆది & కో;
మ్యూజిక్ పబ్లిషర్స్
11/286, చైనాబజారు, మద్రాసు – 1

# ★ ఆయువు పట్టు ★

(12వ పేజీ తరువాయి)

త్థామ అన్నాడు. వాలికప్పుడే విపరీతమైన బాధ గలుగుతోంది! ఓ చుట్టముక్కల కేసుతో తన డిటెక్టివ్ జీవితం అంత్యాని కొచ్చేస్తున్నది. వణికిపోయాడు. వాలిగారి వైఖరికి మిస్. సురేఖ నవ్వాపాలని గట్టి ప్రయత్నం చేస్తున్నది.

కతిలా దూసుకొచ్చాడు కళ్యాణవీధి డిటెక్టివు చాణుక్య.

"వస్తూనే ఆశ్చర్యంగా వాకబు చేశాడు వాలిగార్ని గురించి."

సంగతంతా అశ్వత్థామ మొదలు పెట్టాడు చెప్పటానికి...మధ్యలో అందుకుని పూర్తి చేసింది మిస్ సురేఖ సహాయాన్ని అర్థించాను "అసహాయశూరుడు"గా గతంలో వ్యవహరించిన వాలి!

షాకు (shock) తగిలినవాడిలా తల కిందులయ్యాడు చాణుక్య. తడబడుతూ చెప్పాడు తన మోటారుసైకిలు చవర్లెట్ కొత్త కనపడటంలేదని. అది లేకపోతే, అతడసలు అపరాధ పరిశోధన కనర్హుడట.

అంతా విచిత్రంగా వుంది.

అప్పటికల్లా అర్ధరోజు గడిచిపోయింది. డిటెక్టివ్ లోకంలో బయలుదేరిన ఈ తుఫాను పట్టణం నలుమూలలా కొవ్వురు కమ్మింది. రేడియోలు ఎలుగెత్తాయి. తాజా వార్తలు తయారయినయ్. విలేఖరులు వింతగా చెప్పారు.

శ్రీ వాలిగారింట్లో డిటెక్టివు లందరూ గుమిగూడి గుసగుసలు ప్రారంభించిన వారే! అంతా ప్రఖ్యాత డిటెక్టివు వాలిగారికి సహాయం చేయాలని కుతూహలం కలవారే! కానిలాభం కే.... ప్రఖ్యాతి వార్జించిన వారందరు వారివారి పరికరాలను, పారేసుకొని, ఆలోచనా సామగ్రి దూరమైనవారే!

డిటెక్టివు భీమసింగ్ పిపర్ పోయిందటే, ఔ! శర్మ చాంతాడు కోసం (ప్రాకీది) బాధపడుతున్నాడు; డి. యుగంధర్, అసిస్టెంటు గాజుకోసం రంగులు వేస్తుంటే, వకీలు నరదానందం తన కల్లకోటు కోసం వాపోతున్నాడు.

గొడవ గొడవగా వుంది డిటెక్టివు లోకం. రాత్రి అయ్యేసరికి వారందరు రాలిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వాలి చుట్టముక్కల కేసు కనిపించకపోయినా, అశ్వత్థామ గారి అసిస్టెంటు కళ్ళు బాగుపడకపోయినా, చాణుక్యగారి చవర్లెట్ చేతికందకపోయినా యితర తరహాలు మారకపోయినా, వారం పేర్లు డిటెక్టివు లోకంనుండి. సాయంత్రం 6 గంటల తరువాత పర్దుకోవాల్సిందే! ఆమహా నగరం చిన్నబోయి, చితికిపోవాల్సిందే! ప్రపంచ చరిత్రలో రాలని, రాలబోని నక్షత్రాలు రాలిపోవాల్సిందే!

అంతా అంధకార బంధురంగా మారుతుంది "దోపిడీలు...హత్యలు...నల్లబజారు అవినీతి...అన్యాయం ... ఆడవాళ్ళ అఘాయిత్యాలు అన్నీ విజృంభించి ... సర్వనాశనం అవ్వాల్సిందే!

"తోకచుక్క పుట్టింది, అని శాస్త్రజ్ఞులు చెపుతుంటే విన్నాం కాని... ఇంత అనర్థకం సంభవిస్తుందని కలకన్నామా?" కళ్ళు తుడుచుకుంటూ ప్రకటించాడు... పరశురామ్.

"కలియుగాంతంలో... ఇలాంటి దౌర్భాగ్యపు పనులు జరుగుతవని... ఏనాడో వ్రాశాడు," విరాళను వ్యక్తం చేయాలని వుద్దేశ్యంతో వ్రాక్కుచ్చాడు, డింభాసుర రావు...

## 2

దారినపోయే దానయ్యకు, ప్రక్కనపోయే పమిడయ్య చెప్పాడు, "విశేషాలన్నీ" చాల విసురుగా.

"అలాగా?" అన్న దానయ్యకు "అదే నోయ్, అలాచూడు అట్టుడికి పోతున్నట్టు వుడికిపోతోంది," అంటూ పరిగెత్తిపోయాడు పమిడయ్య.

దరి, పరితోచని దానయ్యకు తలకుమించిన ఆలోచన తట్టింది. మరేంలేదు. తనూ ఓడిటెక్టివు నవుదామని.

తిటాలున ఆటోరిక్షా ఎక్కి తక్షణం వాలి ఇలు చేరాడు.

సాయంత్రం, నాలుగు గంటలు కొట్టాలనుకొంటోంది.

వాలిగారి ఇల్లు వానవెలిసిన దావిలా ప్రశాంతంగా వుంది. మనుషులున్న అలికిడి లేదు. దానయ్య ధన్మని ఆగి, తొంగి చూచాడు.....అంతా వున్నారు.....ఎవరి స్థావాల్లో వారు.

వాలిగారు చాణుక్యగారి చుట్టు పొగకేసి ఆశగా చూస్తున్నారు. అశ్వత్థామ మిస్. సురేఖ ఎడం కంటిలోకి ఏదోగా చూస్తున్నారు. చాణుక్యగారు భీమసింగు మోటారుకేసి మొహామాటంగా ... ఇలాగే, డి.శర్మ, రమేష్, పరుశురామ్....వకీలు నరదానందం ... ఏవేవో ఒకే పనిగా వాచినట్లు చూస్తున్నారు.

దానయ్య తరుణం మంచికే వన్నట్టు తరంగంలా వచ్చిపడ్డాడు. డిటెక్టివు మండలి మధ్యకు. అందరికీ నమస్కరించాడు.

"ఎవరు నీవు?" ఆశగా ప్రశ్నించాడు, అశ్వత్థామ. "షెర్లాక్ హోమ్సు గారి ఏకలవ్య శిష్యుడ్ని...డిటెక్టివు దర్యాప్తుగారికి దగ్గరివాణ్ణి; అపరాధ పరిశోధన అంటే అమితమైన ప్రేమకలవాణ్ణి. కొద్ది ప్రవేశం కూడా కలవాణ్ణి. ఇక మీరు దయదలిస్తే, మీకు ప్రత్యక్ష మిత్రుణ్ణి అవ్వాలని కుతూహలం వుంది," అంటూ కొద్దిగా సిగ్గుపడిపోయాడు దానయ్య.

యువకుణ్ణి......విశాలభావాలు కొల్లలుగా కలవాణ్ణి స్వార్థంఅంటే స్వప్నంలో కూడా అసహ్యించుకొనేవాణ్ణి. పేరు, ప్రతిష్ఠ ఇంతవరకు క్రెడిట్ లో లేనివాణ్ణి... నాగురించి అంతగా చెప్పకోవటం బాగుండదనుకోండి ... అయినా కాలం ... డిటెక్టివుగా మారాలని వచ్చాను.

"నాకూ ఈవృత్తిలోకి రావటానికి అడ్డంకులేవిలేవు. వ్యాపారంలో దివాలాతీశాను... పంచాయితీ ఎన్నికల్లో పరాజయం పొందాను...పరీక్షలు పాసవ్వాలనే ప్రయత్నాన్ని పాతిపెట్టాను.

కాబట్టి అవకాశం ఇస్తే మీకు నాడు వాటిల్లిన అవాంతరాన్ని ఆపుచేసి, చరిత్రకు వన్నె సాధించాలని వచ్చాను," అని మరీ సిగ్గుపడిపోయాడు దానయ్య...

అంతా పళ్ళికిలించి నకిలించారు. దానయ్యను తమ దైవమన్నారు కొందరు. మరికొందరు తమ పాలిటి ప్రాణదాత అన్నారు.

వాలిగారు దీవించారు. అశ్వత్థామ జబ్బ చరిచాడు. సురేఖ కరస్పర్శచేసింది. వకీలు నరదానందం గాఢాలింగనం చేసికొన్నాడు. మరికొందరు సాష్టాంగ నమస్కారాలుచేస్తూ "కరయుగములు చరణంబులు..." అంటూ గొణుక్కుంటున్నారు.

దానయ్య, కొన్ని క్షణాలక్రితం దారినపోయే దానయ్య, దరిద్రపు దానయ్య... దౌర్భాగ్యపు దానయ్య...దమ్మిడి చేయని దానయ్య...కాని యిప్పుడో "దర్జా దానయ్య"అయి కూర్చున్నాడు.

అప్పే కూర్చోలే. అందరి ఆశీర్వాదాలు పొంది అపరాధ పరిశోధన ప్రారంభించటానికి బయలుదేరి వెళ్ళాడు.

## 3

దానయ్య వెళ్ళి గంటసేపయింది. తిరిగి రాలేదు. 5½ గంటలు కూడా అయింది. దానయ్య ఆచూకీలేదు.

మరో అరగంటలో అందరి జాతకాలు మారిపోతయ్...

వాలి నీరసంగా మూల్గాడు...చాణుక్య తల్లడిల్లుతున్నాడు...

# ఆయువుపట్టు

6 గంట లవుతుండగానే, అంతరిక్షం నుండి వూడిపడ్డట్లు వచ్చి పడ్డాడు దానయ్య. చాణుక్యగారి చెవర్లెట్ మీద వెనక "రాజా నెక్కించుకొని"—

అంతా హర్షధ్వానాలు చేశారు.

దానయ్య ఆనందంపట్టలేక, ఆనంద పడటం అప్పుడప్పుడ అతి ప్రమాదకరమని ఆనందించటం మాని, అందించాడు అందరి వస్తువులు...

మిగిలింది చివరి ఘట్టం...దానయ్య అందర్నీ ఆనందపరుస్తూ, ఆశ్చర్యపరుస్తూ చెప్పుతున్నాడు తన అనుభవాలను.

"చాణుక్యగారి మోటారు ఎక్కడా" అని ఆలోచించాను ఎక్కడుంటుంది... బహుశా ఆయన షెడ్డులో బదులు మరెక్కడైనా పెట్టారేమో అని వెతికాను...నా అనుమానం. అందరి డిటెక్టివుల - అనుమాల్లా గానె నిజమైంది. ఆయన "మోటారుసైకిలు" తాళ్ళ పెట్టె గదిలో దొరికింది.

అది తీసికొని మిస్. సులేఖగారింటికి వెళ్ళాను. "వాళ్ళ చెల్లాయ్ చెప్పింది, రాత్రి వాళు గోరంటాకు పెట్టకొన్నట్లు. అప్పుడే అనుమానించాను ఆమె కళ్ళలో గోరంటాకు పడి వుంటుంది అనుకొని. కట్టు లిప్పితే కన్ను బాగా నే వుండవచ్చు యిప్పటికల్లా."

ఇహ హనుమంతంగారి భూతఅద్దం... అది ఆయన Meals tabe మీద దొరికింది. బహుశా ఆయన రాత్రి దాంతో అన్నంలో నలకల్ని చూచి వుండవచ్చు.

అలాగే అందరి వస్తువులు దొరికాయి. డా॥ శర్మగారి చాంతాడు (పైకి ప్రాకేది) బక్కెటుకు కట్టబడివుంది. వకీలు వరదానందం గారి నల్లకోటు "భారత్ వాషింగుహౌస్"లో మురికి బట్టల కట్టలో వుంది.

అలా దారినే వస్తూవుంటే "యుగంధరు గారి అసిస్టెంటు "రాజా" కనిపించాడు... రాత్రి అతను అత్తవారింటికి వెళ్ళాడట.

ఇవన్నీ చాల తేలికగానే తేలిపోయాయి. కాని నన్ను చాల బాధపెట్టింది. చాల ఆలోచించాను. కాఫీ, టీ, కోకో...వరసగా త్రాగి మరీ ఆలోచించాను...చివరికి మూర్ మార్కెట్ లో దొరికింది...అక్కడికెలా వెళ్ళిందో మొదట అసలరంకాలేదు.... చివరికిలా నిశ్చయించాను. బహుశా! వాలి గారు దాన్ని పొరపాటున ఏ పాండిబజారులోనో జారవిడచివుంటారు...దాన్ని ఏ లాయడ్ రోడ్డు రౌడీయో మూరుమార్కెట్టులో అమ్మివుంటాడు... ఏమైతేనేం మన వస్తువు దొరికింది. ఇక దుష్టశిక్షణం టారు... తరువాత చూచుకోవచ్చని దారినే పడివొచ్చాను.

దానయ్య కంఠసీమ దండలతో నిండిపోయింది. అంతా ఆశ్చర్యపు పోజునుండి. ఈలో స్థిమితపడి పోవటం ప్రారంభించారు.

ఇంతలో అదరాబాదరా ఇన్స్పెక్టరు జాకబ్ అక్కడికొచ్చాడు.

"వాలిగారు తృప్తిగా కాల్చుతూ" ఏమోయ్ జాకబ్ హంతకుడు దొరికాడా అన్నారు...

"లేదుసార్... వెంబడిస్తున్నాము... ఇప్పుడే యిలా వచ్చాడని మా కానిస్టేబులు కనకం చెప్పాడు"

అరె వీడేసార్...అంటూ దానయ్యను దబాయించి పట్టుకొన్నాడు.

దానయ్య బిక్కమొహం వేశాడు.

దానయ్యలాంటి పెద్దమనిషిని, ప్రజ్ఞావంతుణ్ణి అలా అందరిలో అంత అమర్యాదగా పట్టుకొన్నందుకు డిటెక్టివ్ లోకం మొత్తం మహా తీవ్రంగా గుర్రుమంది.

జాకబు గుండెలు పగిలేంత పనైయింది. చేసిన తప్పు చటుక్కున తెలుసుకొని, చొక్కా వదలి కాళ్లు పట్టుకొన్నాడు.

"క్షమించండి, పొరపాటైయింది. ఆ మాసిన గడ్డం చినిగిన చొక్కా చూచి హంతకుడని పొరపాటు పడ్డాను" అని అతి దీనంగా దానయ్యను వేడుకున్నాడు.

అంతా విని అమాంతంగా అదిరిపడి మరి కొంత క్షమాభిక్షకోసం చేయి చాచాడు.

అంతా "అహా! నిన్ను క్షమించటానికి వీలులేదు అన్నారు. జాకబ్ గుండె పగిలి పోవటానికి సూచనగా ఆగిపోయింది.

దానయ్య దయతలిచాడు...

కాళ్లమీద పడివున్న జాకబ్ ను తట్టి లేపి...తల నిమిరాడు...

డిటెక్టివ్ లోకం అంతా దానయ్య సహృద సౌశీల్యాలకు సంతోషించిపోయింది. ★

---

(30వ పేజీ తరువాయి)

దేశాలకు పెట్రోలు సరఫరా చేయడానికి అమెరికా సంసిద్ధతను ప్రకటించింది.

పోర్టుసయిద్ ను ధ్వంసంచేసి అనేక అమాయక పౌరుల సంహారానికి కారణమైన బ్రిటిష్, ఫ్రెంచి సైన్యాలు ఈజిప్షు భూభాగంనుంచి వెడలగడానికి ఇష్టపడినప్పటికి మరికొంత కాలం దాకా పూర్తి ఉపసంహారణ జరగక పోవచ్చు. అయినా ఇప్పటికే సమితి సైన్యాలు ఈజిప్టు సైనిక శ్రేణికి, బ్రిటిష్ ఫ్రెంచి సైనిక శ్రేణికి మధ్య స్థావరాలేర్పరచుకొని ఉన్నాయి.

## కోటిడాలర్ల ఖర్చు

ఈ సమితిసేనకు అయ్యేఖర్చు ఎవరు భరించాలీఅనేవిషయమై సమితి సర్వసభ్యసమావేశంలో పేచీవచ్చింది. సమితి సేనకయ్యే ఖర్చుకు ప్రత్యేకంగా ఒక చిఠా ఏర్పాటు చెయ్యాలని, మామూలుగా సమితి బడ్జెట్ కు ఏదేశం ఎంతసొమ్ము ఇస్తోందో అదేనిష్పత్తిలో సమితిసేన నిధికి కూడా ఇవ్వాలని ఆయన ఒక తీర్మానం ప్రతిపాదించారు. ప్రస్తుతానికి కోటిడాలర్ల ఖర్చును మంజూరు చేయవలసిందిగా ఆయన సమితిని కోరారు. దీనికి సమితిలో 52 దేశాలు అనుకూలంగాను 9 దేశాలు ప్రతికూలంగాను ఓటుచేశాయి. 18 దేశాలు తటస్థంగా వున్నాయి. సమితి సేన ఖర్చును దురాక్రమణచేసిన దేశాలే భరించాలని రష్యా, దాని అనుచరదేశాలు వాదించినప్పటికీ హామర్ షెల్డు తీర్మానమే నెగ్గింది. సూయజ్ కాలువ మరమ్మతు పని కూడా త్వరగా జరిపించమనీ, అందుకవసరమైన చర్యలన్నీ తీసుకోవలసిందని సమితి హామర్ షెల్డుకు అధికారా లిచ్చింది. అయితే దీనికి కొన్ని చిక్కులున్నాయి.

బ్రిటిష్, ఫ్రెంచి సైన్యాల ఉపసంహారణ జరిగితే గాని సూయజ్ కాలువ మరమ్మతు ప్రారంభం కావడానికి వీలేదని ఈజిప్టు పట్టుబట్టింది. దీనికి హామర్ షెల్డ్ కూడా అంగీకరించారు. కాలువ మరమ్మతు సాధ్యమైనంత త్వరగా జరగడం ప్రపంచ దేశాలన్నిటికీ అవసరమే. యుద్ధ విరమణ సాధించడంలో అమిత కృషిచేసి విజయం పొందిన సమితి కార్యదర్శి, దురాక్రమణదారుల ఉపసంహారణను, కాలువ మరమ్మతును కూడా జయప్రదంగా సాధించగలడనడంలో సందేహం లేదు.

సమితి కార్యదర్శికి నిజానికి పెద్ద అధికారాలేమీ లేవు. అయినా ఆ ఉన్న అధికారాలనే వివేకంతో ఉపయోగించుకుని, డాగ్ హామర్షెల్డ్ వ్యక్తిగతంగా తన సమర్థతను బుజువు చేసుకోవడమే కాక, విశ్వ రాజ్య సమితి పేరు ప్రతిష్ఠలను కూడా కాపాడారు. సమితి విచ్ఛిన్నమై పోతుందని అంతా భయపడిన తరుణంలో అసమాన రాజకీయ దక్షత కనబరచి సమితిలో అనేక విషయాల మీద ఐకమత్యాన్ని సాధించారు. "ప్రపంచ సమస్యలన్నీ సమితి ద్వారా పూర్తిగా పరిష్కారమవుతాయనే అశ్లేశకు ఆయన ఎప్పుడూ పోలేదు. అట్టి పరిష్కారాలను క్రమబద్ధంగా, నెమ్మదిగా సాధించవచ్చునని నేను విశ్వసిస్తాను. ఈ విశ్వాసమే నాకు ధైర్యం కలిగిస్తుంది," అని హామర్ షెల్డ్ ఒకసారి అన్నారు.

అసలు ఇప్పుడు సమితి ఏర్పాటును బట్టి ఇంతకంటె ఎక్కువ ఆశలు పెట్టుకోవడం కూడా సమంజసం కాదేమో.

Printeo and Publishec for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad.